
NP App యూజర్ మాన్యువల్

Login నుంచి సభ్యులను చేర్చడం, చెల్లించడం వరకు — ప్రతి స్టెప్ screenshot తో



Network Partner · network.healthcarepartner.in

Healthcare Partner Network Private Limited · ఫోన్: 77805 06670 · Version 1.0 · 15-10-2026

ఈ పుస్తకంలో

ఏ పని కావాలో ఆ పేజీకి వెళ్లండి

పని	పేజీ
App install చేయడం	3
Login (Sign in), మొదటిసారి T&C	4 – 5
Home screen, menu	6 – 7
Sponsor, Seat ఎంచుకుని **Link Share** చేయడం	8 – 12
Add member — మీరే వివరాలు నింపడం	13 – 16
వారి కోసం **చెల్లించడం** — Pay / Payment link / QR	17 – 19
Seat వేరేవారు తీసుకుంటే — కొత్త చోటు ఎంచుకోవడం	20 – 21
Network, Structure (tree), Referrals	21 – 23
Wallet, Locked Earnings, Payouts	23 – 24
Benefits (బీమా, HCP card)	25
Profile, My accounts, ID card, Membership	26 – 27
Notifications, Support, App update, Sign out	28 – 29
సమస్యలు – పరిష్కారాలు, నియమాలు, సంప్రదించండి	30 – 32

Screenshots లో ఎరుపు నంబర్లు

ప్రతి screenshot మీద ఉన్న గులాబీ రంగు గుర్తులు **1** **2** **3** — text లో అదే గుర్తు ఎక్కడ ఉందో అక్కడే tap చేయాలి.

Screenshots లో పేర్లు, mobile నంబర్లు, మొత్తాలు **ఉదాహరణ** మాత్రమే. మీ app లో మీ వివరాలు కనిపిస్తాయి. కొన్ని చోట్ల (ఫీజు, pair count) కావాలని మసకబార్చాం — మీ app లో మీ సంఖ్య చూపిస్తుంది.

NP App install చేయడం

Android phone కోసం · Play Store లో కాదు — మా website నుంచి

1. పక్కన ఉన్న **QR scan** చేయండి (లేదా website లో 'NP app' button). **NP app file (APK)** download అవుతుంది.
2. Download పూర్తయ్యాక notification లో లేదా **Files › Downloads** లో **NP-….apk** మీద tap చేయండి.
3. '**ఈ source నుంచి install అనుమతించాలా?**' అని అడిగితే **Settings › Allow** (Install unknown apps) ఆన్ చేసి వెనక్కి రండి.
4. **Install** › **Open**. 'Play Protect' హెచ్చరిక వస్తే **More details › Install anyway**.

NP app download

ఒక్కసారి login చేస్తే చాలు

Sign out చేసే వరకు app లో login అలాగే ఉంటుంది. ప్రతిసారి OTP అవసరం లేదు.


కొత్త version వస్తే

Home లో 'Update' banner వస్తుంది. **Profile › NP app › Download update** నొక్కి, పాత app మీదే install చేయండి — మీ login, వివరాలు అలాగే ఉంటాయి (పేజీ 29).


App ను **network.healthcarepartner.in** నుంచి మాత్రమే download చేయండి. వేరేవారు పంపిన APK files install చేయొద్దు.

Login (Sign in) ఎలా?

మీరు register చేసిన mobile నంబర్‌తో — password అవసరం లేదు




Mobile నంబర్ టైప్ చేయండి




SMS లో వచ్చిన OTP

1. **Mobile number** లో మీ 10 అంకెల నంబర్ టైప్ చేసి ఎడమ **1** **Send OTP** **2** నొక్కండి.
2. SMS లో వచ్చిన **6 అంకెల OTP** ను OTP box కుడి **1** లో టైప్ చేయండి. 'Allow' అడిగితే Allow నొక్కితే OTP తనంతట అదే నిండుతుంది. **Verify and sign in** **2**.
3. OTP రాకపోతే 30 సెకన్ల తర్వాత **Resend OTP**. నంబర్ తప్పైతే **Change number**.

Account ఎంచుకోవడం, మొదటిసారి T&C



ఒకే నంబర్‌పై రెండు accounts




మొదటిసారి — 4 boxes tick

1. ఒకే mobile మీద ఒకటి కంటే ఎక్కువ accounts ఉంటే — ఏ account తెరవాలో దాని **Member ID** 1 మీద tap చేయండి. తర్వాత header లో మార్చుకోవచ్చు.
2. మొదటిసారి login అయినప్పుడు **Terms & Conditions** వస్తాయి. చివరి వరకు చదివి, **4 boxes tick** 1 చేసి **I accept** 2.

> Sponsor మీ కోసం చెల్లించినా, **T&C మీరే స్వయంగా accept** చేయాలి. Accept చేయకుండా app తెరుచుకోదు.


Home screen — ఏది ఎక్కడ?




1. **మీ Member ID, పేరు** — tap చేస్తే menu (అన్ని పేజీలు, accounts మార్చడం, Sign out).
2. **Share** — referral link పంపడానికి (పేజీ 8).
3. **+** — Add a member / Members I added (పేజీ 13).
4. **Bell** — మీ notifications. ఎరుపు సంఖ్య = చదవనివి.
5. **కింది bar** — Home · Network · Wallet · Profile · Pages (T&C, బీమా వివరాలు).

> Home లో: Wallet balance, Locked Earnings, మీ benefits, Left / Right team సంఖ్యలు, Sponsor వివరాలు.

Quick actions, Account menu



Home కింద — Quick actions




Member ID మీద tap — menu

- **Quick actions:** My Referrals, **Structure** 2, **Share & invite** 1, Wallet, Payouts, Invoices, Support — ఒకే tap తో.
- **Account menu:** My network, Share link, Wallet, Payouts & bank, My profile, ID card, Membership, My accounts, Support, NP app, T&C — అన్నీ ఇక్కడ. కింద **Your accounts** లో వేరే account కి మారవచ్చు.

Link పంపే ముందు — Sponsor, Seat

ఈ రెండూ ఒకసారి నిర్ణయమైతే ఎప్పటికీ మారవు



1 · Who sponsors them


- **Myself** 1 — direct commission **మీకు**.
- **Someone else** 2 — మీ team లో ఒకరిని sponsor గా పెడితే, direct commission **వారికి** (పేజీ 11).

2 · Where they sit


- మీ కింద **Left Side / Right Side** ఖాళీగా ఉంటే — ఆ button నొక్కండి.
- రెండూ నిండి ఉంటే — **Choose an exact place** తో మీ team లో ఖాళీ seat ఎంచుకోండి (తర్వాతి పేజీ).

Sponsor, Seat రెండూ ఎంచుకునే వరకు link కనిపించదు. **Network › Share link** లేదా header లో **Share** నుంచి ఈ screen తెరుచుకుంటుంది.

Exact place ఎంచుకోవడం




ఖాళీ ఉన్నవారి list



Seat ఖరారు

1. **Choose an exact place** ఎడమ **1** తెరవండి. ప్రతి సభ్యుడి పక్కన **both free / Left Side free / Right Side free** అని ఉంటుంది. 'Left & Right full' వాళ్లను ఎంచుకోలేరు. పేరుతో search చేయవచ్చు, లేదా **Show my tree** లో చూసి ఎంచుకోవచ్చు.
2. సభ్యుడి మీద ఎడమ **2** tap చేస్తే **Under …** కుడి **1** వస్తుంది. ఖాళీ ఉన్న **Left Side / Right Side** **2** నొక్కండి.
3. ఆకుపచ్చ **They will sit on the … Side of …** **3** చూసి సరిచూసుకోండి.

Link పంపడం



1. **WhatsApp** 1 — link, మీ code తో message తయారై WhatsApp తెరుచుకుంటుంది. ఎవరికి పంపాలో ఎంచుకోండి.
2. **Copy link** 2 — copy చేసి SMS / ఇంకెక్కడైనా paste చేయండి.


Link లో ఏముంటుంది?

మీ referral code, మీరు ఎంచుకున్న **exact seat**. కొత్త వ్యక్తి చెల్లించగానే నేరుగా ఆ seat లో కూర్చుంటారు.


ఒక్కో వ్యక్తికి seat ఎంచుకుని **విడిగా** link పంపండి. ఒకే link ఇద్దరికి పంపితే, మొదట చెల్లించినవారు ఆ seat తీసుకుంటారు; రెండో వారు wait చేయాలి (పేజీ 20).

Sponsor మీ team లో వేరొకరైతే

ఉదా: మీ downline వ్యక్తి కోసం మీరే link తయారు చేయడం



Team నుంచి sponsor ఎంచుకోవడం



వారి team లో seat

1. **Someone else** ఎడమ 1 నొక్కండి. మీ team list వస్తుంది — sponsor అయ్యే వ్యక్తి 2 పేరు మీద tap చేయండి (search కూడా చేయవచ్చు).
2. **… (Sponsor)** కుడి 1 గా వారి పేరు కనిపిస్తుంది. తర్వాత వారి కింద / వారి team లో seat ఎంచుకోండి 2.
3. Link పంపండి. ఈ link తో చేరితే **direct commission ఆ sponsor కి** వెళ్తుంది, మీకు కాదు.

Link అందుకున్న వ్యక్తి ఏం చేయాలి?

Registration website లో జరుగుతుంది — app అవసరం లేదు

1. WhatsApp లో వచ్చిన **link మీద tap** చేయండి. Registration page తెరుచుకుంటుంది — sponsor code, seat ముందే నిండి ఉంటాయి.
2. **Mobile number** ఇచ్చి OTP తో నిర్ధారించండి. ఈ నంబర్‌తోనే తర్వాత login అవుతారు — ఇది **మారదు**.
3. **వివరాలు:** పేరు (Aadhaar లో ఉన్నట్టే), పుట్టిన తేదీ, gender, email, చిరునామా (village search), PIN, father's name, occupation, Aadhaar, PAN, nominee, bank.
4. **Terms & Conditions** చదివి boxes tick చేయండి.
5. **ఫీజు చెల్లించండి** — UPI / card / net banking. Website లో చూపించిన ఫీజు + GST మాత్రమే.
6. చెల్లించగానే **Member ID** వస్తుంది, seat లో place అవుతారు. **NP app install** చేసి (పేజీ 3) login అవ్వండి.


Form నింపితే సరిపోదు

ఫీజు చెల్లించిన తర్వాతే సభ్యత్వం మొదలవుతుంది. చెల్లించని registration కొన్ని రోజుల్లో రద్దవుతుంది. Registration మధ్యలో ఆగిపోతే — అదే link మళ్ళీ తెరిచి, అదే నంబర్‌తో కొనసాగించవచ్చు.


స్వయంగా register చేయలేనివారి కోసం — మీరే **Add member** తో వివరాలు నింపవచ్చు (తర్వాతి పేజీ).

Add member — మీరే వివరాలు నింపడం

Phone, internet లేనివారు లేదా స్వయంగా చేయలేనివారి కోసం




Header లో + నొక్కితే




Add a member screen

1. Header లో **+** నొక్కి **Add a member** ఎడమ **1** ఎంచుకోండి. ఇప్పటికే చేర్చినవారి కోసం **Members I added** **2**.
2. ముందుగా **Who sponsors them** కుడి **1** — Myself లేదా Someone else.
3. తర్వాత **Where they sit** **2** — seat ఎంచుకోండి (link share లాగే, పేజీ 8–9). Seat ఎంచుకునే వరకు కింద form మసకగా, నింపలేని విధంగా ఉంటుంది.

Seat, వ్యక్తిగత వివరాలు




Seat ఖరారు — form తెరుచుకుంది




పేరు, mobile, gender, DOB

1. **Under …** ఎడమ **1** — ఎవరి కింద, **Left / Right** **2**, ఆకుపచ్చ సందేశం **3** సరిచూసుకోండి.
2. **Full name** కుడి **1** Aadhaar లో ఉన్నట్టే. **Mobile number** రెండుసార్లు **2** — వారి login, OTP ఈ నంబర్‌కే. **వారితో నిర్ధారించుకోండి.**
3. **Gender**, **Date of birth** (calendar లో ఎంచుకోండి), **Email** — మిగతా వివరాలు కింద.

చిరునామా, బీమా వివరాలు



Village search — అన్నీ ఒకేసారి




బీమా వివరాలు, Add member


1. **Address** ఎడమ 1 — ఇంటి నంబర్, వీధి. **Find their village** 2 లో ఊరి పేరు టైప్ చేసి list నుంచి ఎంచుకుంటే State, District, Mandal, Village అన్నీ నిండుతాయి. తర్వాత **PIN code**.
2. **Insurance details:** Father's name, Occupation, Aadhaar, PAN, **Nominee** పేరు (కుడి 1), nominee పుట్టిన తేదీ, Relation. **వారిని అడిగి నింపండి — ఊహించి రాయొద్దు.**
3. **Add member** 2 నొక్కండి. **ఇప్పుడు ఏమీ charge కాదు.**

> Aadhaar, PAN, nominee తప్పైతే బీమా రాదు, claim తిరస్కరించబడవచ్చు. ఈ వివరాలు తర్వాత office ద్వారా మాత్రమే మారుతాయి.

చేర్చారు — ఇప్పుడు చెల్లింపు



Added successfully




Members I added


1. **Pay, or send a payment link** ఎడమ 1 — చెల్లింపు పేజీకి. ఇంకొకరిని చేర్చాలంటే **Add another member** 2.
2. **Members I added** లో ప్రతి వ్యక్తికి 3 మార్గాలు: **Pay** కుడి 1 — మీరే చెల్లించడం · **Payment link** 2 — వారికి link పంపడం · **Show QR** 3 — వారు మీ phone పై QR scan చేయడం.

> **Cancel** — mobile నంబర్ తప్పైతే registration రద్దు చేసి, సరైన నంబర్‌తో మళ్ళీ చేర్చవచ్చు. చెల్లించనిది కొన్ని రోజుల్లో దానంతట అదే రద్దవుతుంది ('... days left').

మార్గం 1 — మీరే చెల్లించడం (Pay)



T&C — 4 boxes




వారి నంబర్‌కు code

1. **Pay** నొక్కగానే T&C వస్తాయి. చివరి వరకు scroll చేసి **4 boxes tick** ఎడమ **1** చేసి **I accept · Continue to pay** **2**.
2. **Send the code** కుడి **1** — కొత్త సభ్యుడి mobile కు OTP వెళ్తుంది. **వారిని ఆ code చెప్పమని అడగండి.**

> ఈ code ఎందుకు? Mobile నంబర్ నిజంగా వారిదే అని నిర్ధారించడానికి. తప్పు నంబర్ వల్ల మీ డబ్బు వృథా కాకుండా ఇది కాపాడుతుంది.

Code ఇచ్చి చెల్లించడం




1. వారు చెప్పిన **6 అంకెల code** **1** టైప్ చేయండి.
2. **Pay the membership fee** **2** — payment screen తెరుచుకుంటుంది.
3. **UPI / card / net banking** తో చెల్లించండి.
4. చెల్లింపు పూర్తయితే '**... is now a member**' అని వస్తుంది. List లో వారి పక్కన **PAID**, కొత్త Member ID.

చెల్లింపు మధ్యలో ఆగిపోయి డబ్బు కట్ అయితే మళ్ళీ చెల్లించకండి — కొన్ని నిమిషాలు ఆగి list refresh చేయండి, లేదా **77805 06670** కి call చేయండి.

మీరు చెల్లించినా, ఆ సభ్యుడు మొదటిసారి login అయినప్పుడు T&C ను **స్వయంగా** accept చేయాలి.

మార్గం 2, 3 — Payment link, QR

వారే తమ phone నుంచి చెల్లిస్తారు



Payment link




Show QR

1. **Payment link: WhatsApp to ...** ఎడమ **1** — link నేరుగా వారి WhatsApp నంబర్‌కు. లేదా **Copy** **2**. వారు link తెరిచి GPay / PhonePe / ఏ UPI app తో అయినా చెల్లిస్తారు.
2. **Show QR:** T&C tick చేశాక పెద్ద QR వస్తుంది. వారు తమ UPI app తో **మీ phone పై scan** చేసి చెల్లిస్తారు. దూరంగా ఉంటే **WhatsApp లో పంపండి** కుడి **1** — QR బొమ్మ వెళ్తుంది.
3. చెల్లించగానే screen పై **Paid** వస్తుంది; account వెంటనే activate అవుతుంది.


QR 24 గంటలు పని చేస్తుంది, ఒక్కసారి మాత్రమే చెల్లించవచ్చు. QR సరిగా కనిపించకపోతే 'Whole image' నొక్కండి.

ఎంచుకున్న seat వేరేవారు తీసుకుంటే?

చెల్లింపు సురక్షితం — కొత్త seat మాత్రమే ఎంచుకోవాలి



Home లో ఎరుపు banner




Choose a place


1. చెల్లించే లోపు ఆ seat వేరేవారు తీసుకుంటే, ఆ సభ్యుడు **wait** లో ఉంటారు. మీ Home లో **'... needs a place'** ఎరుపు banner, notification వస్తుంది — దానిపై tap చేయండి.
2. **Choose a place** screen లో వారి వివరాలు, కోరుకున్న seat కనిపిస్తాయి. **Choose a new place** 1 నొక్కండి.

> కొత్త seat ఎవరు ఎంచుకోవచ్చు? **Sponsor**, link పంపిన **upline**, లేదా **office**. ఆలస్యం చేయకండి — place అయ్యే వరకు వారి team లెక్కలు మొదలుకావు.

కొత్త చోటు · My network




Seat ఎంచుకుని Place




Network tab

1. Exact place నుంచి ఖాళీ seat ఎంచుకుని, ఆకుపచ్చ సందేశం సరిచూసి **Place … here** ఎడమ 1 నొక్కండి. వెంటనే place అవుతారు.
2. **Network tab:** Left / Right side సంఖ్యలు, direct referrals, total team, **carry forward** (జత కాని సభ్యులు), today's pairs, total pairs (చెల్లించినవి).

My network structure (Tree)




మీ కింద ఉన్న tree




Card మీద tap — వివరాలు

- పైన **మీరు**, కింద Left / Right లో place అయినవారందరూ. **Cards / Compact** view మార్చుకోవచ్చు; పేరు లేదా code తో **search**; −/+ తో zoom, వేలితో జరపవచ్చు.
- ఏ card మీద tap చేసినా: placement side, status, registered / placed తేదీ-సమయం, ఎవరి కింద, direct referrals, **pairs confirmed**.
- **Leaders** (కంపెనీ ఎంచుకున్నవారు) కి మాత్రమే team సభ్యుల mobile నంబర్, **Call / WhatsApp** buttons కనిపిస్తాయి. ఇతరులకు పేర్లు, IDs మాత్రమే.

My Referrals · Wallet




మీరు పరిచయం చేసినవారు




Wallet tab

- **My Referrals:** Active · Renewal Due · Expired · Pending tabs. ఎవరి renewal దగ్గరపడిందో ఇక్కడ చూసి గుర్తు చేయండి. Search చేయవచ్చు, **+** తో వారి team తెరుచుకుంటుంది.
- **Wallet:** Available balance (తర్వాతి payout కి), **Your pairs** (paid · waiting), **Locked Earnings**, ప్రతి entry వివరాలు.

Locked Earnings · Payouts



Locked Earnings




Payouts & bank


- **Locked Earnings:** మీ direct commissions ఇక్కడ lock లో ఉంటాయి. **'To unlock your direct commission'** లో మీకు ఇంకా ఎన్ని paid pairs కావాలో **మీ సంఖ్య** కనిపిస్తుంది (screenshot లో మసకబార్చాం). అది పూర్తవగానే అన్నీ ఒకేసారి wallet కి.
- **Payouts:** ప్రతి శుక్రవారం bank కి. ప్రతి payout లో Earned, TDS, Admin charge, Transferred, **UTR** నంబర్. CSV / Excel / PDF download.
- Bank account **మీ పేరు మీదే**, verify అయి ఉండాలి — Profile లో చూడండి.

మీ Benefits — బీమా, HCP card

Home › Your benefits › Open




LIC, ICICI Lombard




HCP health card

- **Life cover (LIC):** policy number, LIC member code, valid తేదీలు. **View** — certificate చూడటం · **Download certificate** — PDF.
- **Personal accident (ICICI Lombard):** policy number · **Download policy**.
- **HCP health card:** card number · **Open my HCP Card** 1 — HCP website లో మీ card, hospitals, admission support.
- Policy number ఇంకా రాకపోతే — మీ పేరు బీమా సంస్థకు వెళ్లే process లో ఉంది.

Profile · My accounts




Profile tab




My accounts

- **Profile:** photo, account వివరాలు, చిరునామా, KYC (Aadhaar, PAN), nominee, **bank account**. కొత్తగా నింపిన వివరం **5 నిమిషాల్లోనే** మార్చవచ్చు; తర్వాత office ద్వారా.
- **My accounts:** ఒకే mobile మీద ఉన్న accounts అన్నీ, ఒక్కోదాని balance. Tap చేసి మారండి. **Open another account** — మరో account (sponsor, seat ఎంచుకుని).
- గుర్తుంచుకోండి: ఎన్ని accounts ఉన్నా **బీమా policy ఒక్కటే** — మొదటి account మీద.

ID card · Membership, Renewal




My ID card




Membership

- **ID card:** ముందు మీ **photo** పెట్టండి (ముఖం, భుజాలు స్పష్టంగా). తర్వాత **Request ID card**. Office ఆమోదించగానే notification — download, print, share చేయవచ్చు.
- **Membership:** status, మొదలైన / ముగిసే తేదీ, మిగిలిన రోజులు, grace window.
- **Renewal:** గడువుకు ముందే app లో renew చేయండి. గడువు తర్వాత 7 రోజులు దాటితే seat, team శాశ్వతంగా పోతాయి.

Notifications · Support




Bell — Notifications




Support

- **Notifications:** pair commission, కొత్త సభ్యులు, payouts, seat కావాలి, office ప్రకటనలు. Tap చేస్తే సంబంధిత screen తెరుచుకుంటుంది. **Mark all read**.
- Notifications రావాలంటే phone లో NP app కి **notifications Allow** చేయండి (Settings › Apps › NP › Notifications).
- **Support:** office కి call చేసేటప్పుడు అడిగే మీ వివరాలు (Member ID, mobile, sponsor), తరచుగా అడిగే ప్రశ్నలు, office కి call.

App update · Sign out



Profile › NP app



Menu లో చివర Sign out

- **NP app:** మీ version. కొత్తది ఉంటే **Download update** — download అయిన file తెరిచి, ఈ app మీదే install చేయండి. Login, వివరాలు అలాగే ఉంటాయి.
- **Sign out:** Member ID మీద tap › menu చివర **Sign out** 1. వేరేవారి phone లో login అయితే తప్పకుండా sign out చేయండి.

సమస్యలు – పరిష్కారాలు

OTP రావడం లేదు
నెట్‌వర్క్ చూసుకోండి, 30 సెకన్ల తర్వాత Resend OTP. register చేసిన నంబరేనా చూడండి. అయినా రాకపోతే 77805 06670.

'Finish your registration on the website' అని వస్తోంది
ఆ నంబర్‌పై registration ఉంది కానీ ఫీజు చెల్లించలేదు. Website లో registration పూర్తి చేసి చెల్లించాక login అవ్వండి.

Share లో link కనిపించడం లేదు
Sponsor, Seat రెండూ ఎంచుకోవాలి. ఆకుపచ్చ సందేశం వచ్చాకే link వస్తుంది.

Add member form నింపలేకపోతున్నా (మసకగా ఉంది)
ముందు Sponsor, Seat ఎంచుకోండి. తర్వాత form తెరుచుకుంటుంది.

Mobile నంబర్ తప్పుగా పెట్టాను
Members I added › Cancel › సరైన నంబర్‌తో మళ్ళీ Add member. చెల్లించాక నంబర్ మారదు.

డబ్బు కట్ అయింది కానీ PAID కాలేదు
మళ్ళీ చెల్లించకండి. కొన్ని నిమిషాలు ఆగి refresh చేయండి; అయినా లేకపోతే 77805 06670.

నా direct commission ఎందుకు lock లో ఉంది?
కావలసిన paid pairs పూర్తి కాలేదు — Wallet › Locked Earnings చూడండి.

Payout రాలేదు
మొత్తం ₹1,000 కంటే తక్కువ, లేదా bank account verify కాలేదు — Profile లో bank చూడండి.

గుర్తుంచుకోవాల్సిన నియమాలు

1. **Sponsor, Seat ఎప్పటికీ మారవు** — link పంపే / Add చేసే ముందే సరిచూసుకోండి.
2. **ఒక్కొక్కరికి విడిగా** seat ఎంచుకుని link పంపండి.
3. **Website లో ఉన్న ఫీజు + GST మాత్రమే.** ఎక్కువ వసూలు చేస్తే account suspend, commission నిలిపివేత.
4. **వివరాలు వారివే, సరైనవే** — పేరు, DOB Aadhaar లో ఉన్నట్టే; Aadhaar, PAN, nominee వారిని అడిగే.
5. **సభ్యులు బీమా ఏజెంట్లు కాదు.** Website, T&C లో లేని హామీలు ఇవ్వకండి. ఆదాయం హామీ కాదు.
6. **OTP / code ఎవరికీ చెప్పకండి** — మీరు చెల్లిస్తున్న సభ్యుడి code మాత్రమే, వారి అనుమతితో.
7. **గడువుకు ముందే renew** చేయండి; locked డబ్బు గడువు రోజే పోతుంది.

ప్లాన్, కమిషన్ నియమాల పూర్తి వివరాలు: **'రెఫరల్ కమిషన్ ప్లాన్'** పుస్తకం. సభ్యత్వం, బీమా: **'సభ్యత్వ గైడ్'**.

సహాయం కావాలా?

77805 06670

Office · support@healthcarepartner.in

NP website	network.healthcarepartner.in
HCP website	healthcarepartner.in
Branch Office	#1-7-894/1, 1st Floor, Near Raj Hostel / Union Bank, Hunter Road, Hanumakonda, Warangal, Telangana

NP app download

NP website

Terms & Conditions

Call చేసేటప్పుడు మీ **Member ID**, register చేసిన **mobile నంబర్** దగ్గర ఉంచుకోండి (Profile › Support లో కనిపిస్తాయి).

ఈ పుస్తకం app version 1.0.1 ప్రకారం. App మారితే screens కొద్దిగా మారవచ్చు.